ఘనంగా సద్దుల బతుకమ్మ



నవతెలంగాణ-మిడ్జిల్

మండల కేంద్రంతోపాటు,ఆయాగ్రామాలల్లో మాజీ మహిళా సర్పంచులు మంగమ్మ శ్రీనివాసులు, రాధిక వెంకట్ రెడ్డి, సుమతమ్మ రాధిక ప్రతాప్ రెడ్డి ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగను నిర్వహించారు. అనంతరం చెరువులలో నిమగ్నం చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్,బీజేపీ,బీఆర్ఎస్, ప్రజాసంఘాల నాయకులు, మహిళలు మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాఘవేందర్‌కు ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ -మిడ్జిల్

ఒకే పాఠశాలలో 10వ తరగతి వరకు చదువుకొని కిడ్నీ సమస్యతో బాధపడుతున్న రాఘవేందర్.2002 చిన్ననాటి స్నేహితులు 20వేల రూపాయలు ఆర్థిక సహాయని అందజేశారు. గురువారం మండలంలోని వాడియాల గ్రామానికి చెందిన రాఘవేందర్ మిడ్జిల్ మండల కేంద్రాల్లో ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న రాఘవేందర్ కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న 2002 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు స్నేహితుడికి ఆర్థిక సాయం అందజేసి ధైర్యాన్ని ఇచ్చారు.ఇకపై కూడా తోటి మిత్రుడికి అండగా ఉంటామని స్నేహితులు తెలిపారు.కార్యక్రమంలో స్నేహితులు కే లింగం, హరిబాబు,కె,యాదయ్య కే శ్రీనివాసులు, టి.శివ ,నిస్సార్ ఉన్నారు.

కొల్లూరులో ఘనంగా పోచమ్మ బోనాలు

నవతెలంగాణ -నవాబ్‌పేట



ప్రతి ఏటా దసరా ఉత్సవాల్లో భాగం గా గౌడ సంఘం కృష్ణయ్య గౌడ్ ఆధ్వర్యం లో కొల్లూరు లో బోనాల పండుగను జరుపుకుంటారు..ఈ భోనాల పండుగను దసరా నవరాత్రులలో భాగంగా బుధ వారం పోచమ్మ, గురువారం భువనమ్మ, శుక్రవారం బంగారు మైసమ్మ భోనాల పండుగ ఉత్సవాలు ఉమ్మడి గ్రామాలల్లో ఈ మూడు రోజుల ఉంటుందన్నారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంచికంటి సౌజన్య రఘు గుప్త, మాజీ ఉపసర్పంచ్ వడ్ల నరసింహచారి, శ్రీవీరాంజనేయ స్వామి దేవాలయ చైర్మన్ లక్ష్మీ నరసింహరాజు, నాయకులు ఎదుట్ల సుధీర్ రెడ్డి, సేవ్యానాయక్, వాసుయాదవ్,మహమ్మద్ ఖాజా మైనొద్దీన్,లంబ వెంకటయ్య,జెట్టిగారి కృష్ణయ్య గౌడ్, దక్షిణామూర్తి మహిళలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగస్తుల డీఏలు, పెండింగ్ బిల్లుల మంజూరు ఎప్పుడూ ..

- ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఫారుఖ్ హుస్సేన్

నవతెలంగాణ- మహబూబ్ నగర్



ఉద్యోగ, ఉపాధ్యాయుల డీఏలు, పీఆర్సీ పెండింగ్ బిల్లులను ఎప్పుడూ మంజూరు చేస్తారని ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఫారుఖ్ హుస్సేన్ గురువారం ఓ ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలోని ఉద్యోగుల ఆర్థిక సమస్యలు పరిష్కారం చేయకుండా మొదటితేదీనే జీతాలు ఇస్తామన్నంటూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని తెలిపారు. ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలను తొక్కిపెట్టి మనది ఫ్రెండ్లీ ప్రభుత్వమని చెప్పుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పదోన్నతులు, బదిలీలు పార దర్శకంగా చేసినప్పటికీ సగటు ఉద్యోగి, పెన్షనర్ చూసేది సమయానికి డీఏ మాత్రమేనని పేర్కొన్నారు. ఉద్యోగులకు తీపికబురు జూన్ 2, దసరా, దీపావళి అని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌కు ఘన సన్మానం



నవ తెలంగాణ- మిడ్జిల్

బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డిని ఆమె స్వగ్రామంలో గురువారం వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యం లో శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. సందర్భంగా ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు బాల్‌రెడ్డి, మాట్లాడుతూ, రైతుల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు. రైతు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా రైతులకు అండగా నిలవాలని తెలిపారు.జర్నలిస్టు సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయించాలన్నారు.కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రాజేష్ కుమార్, మండల విలేకరులు రాఘవేందర్ రెడ్డి శ్రీనివాసులు, నిసార్, శ్రీనివాసులు భీమ్ రాజు, అశోక్, విజయ్, కేశవ్, నిరంజన్ నందు, వివిధ పార్టీల నాయకులు శ్రీనివాసులు, వెంకటయ్య, మంగలి నరసింహ, సుకుమార్, పాల్గొన్నారు.

గ్యాస్ ప్రొజెటింగ్ పత్రాలందజేత



నవతెలంగాణ- బాలానగర్

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు సూత్రాల గ్యారెంటీ పథకాలను ఒక్కొక్కటి అమలు చేస్తుందని గ్రామ కార్యదర్శి శివకుమార్ అన్నారు. గురువారం బాలానగర్ మండల పరిధిలోని బోడ జానంపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన 6 గ్యారంటీలో భాగంగా దీపం పథకం లబ్ధిదారులకు ప్రొస్టింగ్స్ పత్రాలను లబ్ధిదారులకు ఇచ్చారు. కార్యక్రమంలోకాంగ్రెస్ ఓటీసీ సెల్ మండల అధ్యక్షుడు పొట్లపల్లి యాదయ్య, సింగల్ విండో వైస్ చైర్మన్ బి ప్రతాప్. గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు హైమావతి, అంగన్వాడీ టీచర్ చెన్నమ్మ ఆశా వర్కర్ లక్ష్మమ్మ ఉన్నారు.

దసరా లోపు రైతు భరోసాను అమలు చేయాలి

బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు దారా రామచందర్

నవతెలంగాణ నవాబ్‌పేట

దసరా లోపు రైతు భరోసాను అమలుచేయాలని,2 లక్షల రుణం తీసుకున్న వ్యవసాయం రైతులకు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వము రునమాఫీ చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దారా రామచందర్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో దసరా లోపు రైతు భరోసాను అమలు చేస్తామని చెప్పిందని దానిని దసరా లోపే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
శుక్రవారం | అక్టోబర్ 11. 2024 | www.navatelangana.com

పిన్న వయసులోనే స్నేహికకు ఉద్యోగం

నవతెలంగాణ- నవాబ్ పేట



నవాబుపేట మండల పరిధిలోని యన్మంగండ్ల గ్రామానికి చెందిన కొల్లూరు వెంకటేష్ వత్తి రీత్యా గన్మెన్ తన కూతురు స్నేహిక ఈ సంవత్సరం జులైలో నిర్వహించిన డీఎస్సీ ఉపాధ్యాయ అర్హత పరీక్షల్లో మంచి ప్రతిభ కనబరిచారు. ఎస్జిటి, స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయ అర్హత పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన స్నేహిక ఉద్యోగం వచ్చింది.దింతో ఆమె తల్లి దండ్రులు ఆనందగా ఉన్నారు. బుధవారం డీఈవో రవిందర్ చేతుల మీదుగా ఉపాధ్యాయ నియమాయక పత్రం అందుకోన్నారు.

కొండారెడ్డిపల్లికి రూ.100 కోట్లు

- సీఎం రేవంత్ రెడ్డి చూపు ఉమ్మడి జిల్లా వైపు..
- సర్వాంగ సుందరంగా గ్రామ అభివృద్ధి
- 12న రోడ్లు, జీపీ భవనం, కమ్యూనిటీ హాలు గ్రంథాలయ ప్రారంభోత్సవం
- దసరా పండుగకు రానున్న సీఎం





రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సొంత గ్రామం నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండలం కొండారెడ్డిపల్లి. శ్రీశైలం జాతీయ రహదారికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉంది. రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆ గ్రామాన్ని అధికారులు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. 2100 మంది ఓటర్లు ఉన్న ఆ గ్రామానికి రూ.100 కోట్లతో అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నారు. గ్రామ పంచాయతీ భవనం, గ్రంథాలయం, పశువుల దవాఖాన, పాల శీతలీకరణ కేంద్రం, రైతు వేదిక, రహదారులను శరవేగంగా ఇప్పటికే పూర్తి చేశారు. కాగా, శనివారం దసరా పండుగ కావడంతో సీఎం రేవంత్ రెడ్డి సొంత గ్రామానికి వస్తుండటంతో అధికారులు అభివృద్ధి పనులను దగ్గరుండి పూర్తి చేస్తున్నారు. ముఖ్యమంత్రి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలను మంజూరు చేయాలనే విషయంలో గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకువచ్చే అవకాశాలున్నాయి.

నవతెలంగాణ- మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

వంగూరు మండలం కొండారెడ్డిపల్లిలో జరుగుతున్న అభివృద్ధి పట్ల నేడు రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరుగుతున్నది. 2100 ఓటర్లున్న ఈ గ్రామానికి ఏకంగా అభివృద్ధి పనులకు రూ.100 కోట్లు ఖర్చు చేస్తున్నారు. జాతీయ రహదారి 7 నుంచి కొండారెడ్డిపల్లి వరకు నాలుగు లైన్ల రహదారికి రూ.16 కోట్లు కేటాయించారు. సర్వారెడ్డిపల్లి నుంచి జంగారెడ్డిపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణం కోసం మరో రూ.20 కోట్లు, గ్రామ అభివృద్ధి కోసం వివిధ భవనాల నిర్మాణంలో భాగంగా రూ.19 కోట్లు, అంతర్గత డ్రయినేజీ కోసం రూ.18 కోట్ల నిధులు వినియోగిస్తున్నారు. ఇంకా ప్రభుత్వాస్పత్రి, ప్రతి ఇంటికీ సోలార్, బ్యాంకింగ్ వ్యవస్థ, ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థల ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఇవన్నీ పూర్తయితే రూ.100 కోట్లకు పైగానే ఖర్చు చేయాల్సి వస్తోంది. కొండారెడ్డిపల్లిలో జరుగుతున్న అభివృద్ధి పనులతో జిల్లాను మొత్తం ప్రభావితం చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. పశువుల దవాఖానకు రూ.45లక్షలు, వెనుకబడిన తరగతుల భవనానికి రూ.58 లక్షలు, గ్రంథాలయానికి రూ.55 లక్షలు, గ్రామపంచాయతీ భవనానికి రూ.72 లక్షలు, ఎస్సీ కమ్యూనిటీ హాలుకు రూ.20 లక్షలు, పాల శీతలీకరణ కేంద్రానికి రూ.2.50 కోట్లు, చిల్డ్రన్ పార్కు రూ.14 లక్షలు, రైతు వేదికకు రూ.13 లక్షలు, జిమ్ కోసం రూ.18 లక్షలు, ప్లాంటేషన్‌కు రూ.20 లక్షలు, పైపులైన్ కోసం రూ. 93 లక్షలు సీసీ రోడ్ల కోసం ఖర్చు చేస్తున్నారు. అలాగే, ప్రతి ఇంటికీ 2,14,000తో 300 మంది కుటుంబాలకు సోలార్ లైటింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయనున్నారు. ముఖ్యమంత్రి వస్తున్న సందర్భంగా ఇరవై ఇండ్లకు ప్రారంభోత్సవాలు జరగనున్నాయి. ముఖ్యంగా వ్యవసాయ పంపు సెట్లకు సైతం సోలార్ వ్యవస్థను కల్పించనున్నారు. గ్రామంలో 860 మోటారు పంపులు ఉన్నాయని వీటికి సోలార్ లైటింగ్ వ్యవస్థ ఏర్పాటు ద్వారా విద్యుత్ వినియోగాన్ని తగ్గించనున్నట్టు అధికారులు చెబుతున్నారు. సీఎం సొంత నిధులతో గ్రామపంచాయతీ భవనానికి స్థలం కొనుగోలు చేశారు. సుమారు రూ.3 కోట్లతో ఆంజనేయ వెంకటేశ్వర ఆలయాన్ని నిర్మిస్తున్నారు. సీఎం కాకముందు నుంచి రేవంత్ రెడ్డి ఏ వాహనం కొన్నా ఈ దేవాలయం దగ్గరే పూజ చేయిస్తూ ఉండే వారని గ్రామస్తులు చెబుతున్నారు.







రేవంత్ రెడ్డి వైపు ఉమ్మడి జిల్లా చూపు

రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి తొమ్మిది నెలలు కావస్తున్న సందర్భంగా జిల్లాకు వస్తున్న రేవంత్ రెడ్డి వైపు మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలు చూస్తున్నారు. అనేక పెండింగ్ పనులు పూర్తి అవుతాయన్న భరోసాతో ఉన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రిగా మొదటిసారి సొంత గ్రామానికి వస్తుండటంతో వేలాది మంది ఆ గ్రామానికి వచ్చే అవకాశాలున్నాయి. జిల్లాలో ఉపాధి అవకాశాలను పెంపొందింప చేసుకోవడానికి పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగు నీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరుతున్నారు.

అభివృద్ధి పనులు చకచకా సాగుతున్నాయి



నాగర్ కర్నూల్ జిల్లా వంగూర్ మండలం కొండారెడ్డిపల్లి గ్రామానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తుండటంతో అభివృద్ధి పనులు చకచకా జరుగుతున్నాయి. గ్రామపంచాయతీ కార్యాలయం, పశు వైద్య శాల వంటి నిర్మాణాలు ఇప్ప టికే పూర్తయ్యాయి. పెండింగ్‌లో ఉన్న పనులనూ త్వరలో పూర్తి చేస్తాం.

విజయభాస్కర్, కొండారెడ్డిపల్లి ఎంపీడీవో

గ్రామ సమస్యలపై ఉద్యమించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు కే.గోపాల్ , జిల్లా కమిటీ సభ్యులు కే.నరసింహులు
- సీపీఐ(ఎం) మండల మహాసభ

నవ తెలంగాణ-మహమ్మదాబాద్

రైతు,కార్మికుల సమస్యలపైన,ప్రజల సమస్యలపై ఉద్యమించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు కే.గోపాల్ ,జిల్లా కమిటీ సభ్యులు కే.నరసింహులు అన్నారు.మహమ్మదాబాద్ మండలంలోని జూలపల్లి గ్రామంలో సీపీఐ(ఎం) మండల మహాసభ శివ అధ్యక్షతన మహమ్మదాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల మహాసభ గురువారం నిర్వహించారు. మహాసభ ప్రారంభానికి ముందు సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు కే.గోపాల్ సీపీఐ(ఎం) జెండాను ఎగురవేశారు.ఇటీవల కాలంలో మరణించిన సీపీఐ(ఎం) ఆల్ ఇండియా కార్యదర్శి సీతారాం ఏచూరి,లక్ష్మీదేవమ్మ తదితరులకు నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలో రైతు సమస్యల పైన, కార్మికుల సమస్యల పైన ఉద్యమాలు నిర్వహి ంచాలన్నారు. రాబోయే రోజుల్లో జూలపల్లి నుంచి నంచర్ల గేటు వరకు బీటీ రోడ్డు పునరుద్ధ రించా లన్నారు.గత రెండు సంవ త్సరాలుగా ట్రాన్స్‌ఫార్మర్ కోసం డీడీలు తీసిన రైతులకు ట్రాన్స్‌ఫార్మర్ ఇవ్వలేదన్నారు. వీటిపై ఉద్యమాలు నిర్వహించా లన్నారు. ఉరచెరువు దగ్గర తండా కు వెళ్లడానికి ఇబ్బందిగా ఉందని కల్వర్టు ఏర్పాటు చేయాలని కోరారు. బీజేపీ ప్రభుత్వం కులం, మతం పేరుతో ప్రజల మధ్య విభేదాలను సష్టించి,రాజకీయ లబ్ధి కోసం కుటిల రాజకీయాలను చేస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ధరణి సమస్యలను పరిష్కరించాలని రైతుబంధు రైతు భరోసా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీ ఐ(ఎం) నాయకులు రాజు, బాల్ రెడ్డి, అంజిలయ్య, నారాయణ,బాల్,పాండు, సుధాకర్ పాల్గొన్నారు.



రాజకీయాలకు అతీతంగా దసరా ఉత్సవాలు జరుపుకుందాం

- బాలుర జూనియర్ కళాశాల మైదానంలో దసరా ఉత్సవాలు
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

రాజకీయాలకు అతీతంగా ఈ సారి దసరా పండుగ ఉత్సవాలు జరుపుకుందామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్‌బీ అతిథి గహంలో నిర్వహించిన దసరా ఉత్సవ కమిటీ పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసారి దసరా ఉత్సవాలకు ఓ ప్రత్యేక సంతరించుకుందన్నారు.ఎన్నో సంవత్సరాలుగా జిల్లా పరిషత్ మైదానంలో దసరా ఉత్సవాలు ఎంతో వైభవంగా నిర్వహించే వారమన్నారు. జిల్లా పరిషత్ మైదానంలో నూతనంగా నిర్మిస్తున్న ఆస్పత్రి పార్కింగ్ ఏరియా కావడమే కాకుండా అక్కడ నిర్మాణపు పనులు జరుగుతున్న సందర్భంగా గత సంవత్సం నుంచి ఈ వేడుకలు జిల్లా పరిషత్ మైదానంలో జరుపడం లేదని ఆయన చెప్పారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దసరా ఉత్సవాలు జరుపుకోవాలని దసరా ఉత్సవ కమిటీలో నిర్ణయించామన్నారు. ఆ నిర్ణయానికి కట్టుబడి ప్రభుత్వ బాలుర,జూనియర్ కళాశాల మైదానంలో ఈ దసరా ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ ,మున్సిపాలిటీ సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఘనంగా దసరా ఉత్సవాలు జరిగేందుకు ఏర్పాట్లు చేస్తారని ఆయన చెప్పారు. అతిథులు ఎవరు కూడా వేదిక మీద రాజకీయ ప్రసంగాలు చేయకుండా సూచించాలని ఆయన కోరారు. సమన్వయంతో ఉత్సవాలు వైభవంగా జరిగేందుకు సహకరించా లన్నారు. అనంతరం దసరా ఉత్సవాలు పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, బురుజు సుధాకర్ రెడ్డి, డాక్టర్ మురళీధర్ రావు, చంద్రయ్య ,కె.ఎస్ రవికుమార్,అంజయ్య, సత్తార్ చంద్రకుమార్ గౌడ్, మోహన్ యాదవ్, మాల్యాద్రిరెడ్డి, లక్ష్మీకాంత్‌సారంగి, రామాంజనేయులు పాల్గొన్నారు.



నీటి సరఫరాను నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు

- మిషన్ భగీరథ అధికారులకు అనిరుధ్ రెడ్డి హెచ్చరిక

నవతెలంగాణ -జడ్చర్ల

నీటి సరఫరాను నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని మిషన్ భగీరథ అధికారులకు అనిరుధ్ రెడ్డి హెచ్చరిక సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ప్రజలకు నీటి సరఫరాలో అంతరాయాలు కలిగితే సహించబోనని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మిషన్ భగీరథ అధికార సిబ్బందిని హెచ్చ రించారు. దసరా సందర్భంగా ప్రజలకు ఎలాంటి అవాంతరాలు లేకుండా తాగునీటిని సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అనిరుధ్‌రెడ్డి మాట్లాడారు. తనకు నియోజక వర్గంలోని పలు గ్రామాల నుంచి జడ్చర్ల పట్టణం నుంచి కూడా మిషన్ భగీరథ నీటి సరఫరా విషయంగా ఫిర్యాదులు అందుతున్నాయని చెప్పారు. కేవలం సాంకేతిక కారణాలతోనే కాకుండా సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా కూడా నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదనే ఫిర్యాదులు కూడా తన దృష్టికి వచ్చాయని పేర్కొన్నారు. బాలానగర్ మండల కేంద్రంలో ప్రజలకు కాకుండా ఒక కంపెనీకి నీటిని సరఫరా చేయడానికే అధిక ప్రాధాన్యతిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. పండుగల పైట కూడా ప్రజలకు ట్యాంకర్ల ద్వారా తాగునీటిని తెచ్చుకోవాల్సిన దుస్థితి రాకుండా చూడాలని కోరారు. నీటి సరఫరా మెరుగుదల కోసం ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయం అందించేలా తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో మిషన్ భగీరథకు చెందిన ఎఇఇలతో పాటుగా ఇఇ వెంకటరెడ్డి కూడా హాజరయ్యారు.



గీత కార్మికుల ప్రాణరక్షణకు ప్రత్యేక కిట్లు అందజేత

తమ ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉంద, వారి ప్రాణ రక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి చెప్పారు.

నడక మనిషికి మేలు చేస్తుంది : ఎమ్మెల్యే



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

నడక మనిషికి మేలు చేస్తుంది అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మహబూబ్ నగర్ పట్టణం లోని ఎస్వీఎస్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ప్రపంచ ఆర్థరైటిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వాక్ తాన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, జెండాఊపి వాక్ తాన్ ను ప్రారంభించారు. అంతకుముందు ఆయన మాట్లాడుతూ, మంచి ఆరోగ్యం కోసం మంచి ఆహారపు అలవాట్లు, వ్యాయామం ముఖ్య మన్నారు. కార్యక్రమంలో ఎస్వీఎస్ మేనేజింగ్ డైరెక్టర్ కేజీరెడ్డి ,ఎస్వీఎస్ డైరెక్టర్ రామిరెడ్డి,, డాక్టర్ కృష్ణా రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కేటాయించాలి

నవతెలంగాణ- జడ్చర్ల

దామాషా ప్రకారం అన్ని సామాజిక వర్గాలకు రిజర్వేషన్లు కేటాయించాలని బీసీ జాగృతి సేన మండల ప్రధానకార్యదర్శి గొడుగు నర్సిములు, కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్ అన్నారు. జడ్చర్ల పట్టణం లోని మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో మండల నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు దేశవ్యాప్తంగా అగ్రకులాల ప్రజలు ఏడు శాతం కు మించి లేరని అందులో రెండు శాతంకి మించి పేదలు లేరని విద్యా ఉద్యోగాలలో 10 శాతం రిజర్వేషన్లు ఎలా కేటాయిస్తారని, సామాజిక న్యాయ స్ఫూర్తికి విరుద్ధమని మండిపడ్డారు. రాష్ట్రంలో సబండ కులాల గణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం అన్ని సామాజిక వర్గాలకు రిజర్వేషన్లు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికవిభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్, మండలకార్యదర్శి సురభి రఘు, మండలవర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్, రాములు, శివ శంకర్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు

జడ్చర్లలో తొలగిపోనున్న వర్షపు నీటి కష్టాలు

- అభివృద్ధి పనులకు రూ.22.94 కోట్ల మంజూరు
- రూ.14 కోట్లతో వర్షపునీటి కాల్వల నిర్మాణాలు
- 27 వార్డుల్లోనూ డ్రైన్లు, సిమెంటు రోడ్లు
- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వెల్లడి

నవతెలంగాణ - జడ్చర్ల



జడ్చర్ల మున్సిపాల్టీ పరిధిలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడానికి ప్రభుత్వం రూ.22.94 కోట్లను మంజూరు చేసిందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. తెలంగాణ అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ద్వారా ఈ నిధులను మం జూరు చేయించామని గురువారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.జడ్చర్ల మున్సి పాల్టీలో అభివృద్ధికి అత్యవసరమైన పనులకు నిధులు కావాలని తాను రూ. 22.94 కోట్ల కు సంబంధించిన ప్రతి పాదనలను జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి సమర్పించగా ప్రభుత్వం వాటిని యధాతథంగా మంజూరు చేసిందని అనిరుధ్ రెడ్డి వివరించారు. జడ్చర్లలో వర్షం కురిసినప్పుడు వర్షపు నీరు ప్రవహిం చడానికి అనువైన డ్రైనేజీ వ్యవస్థలేని కారణంగా వర్షపునీరంతా రోడ్లపై నిలబడిపోయే పరిస్థితి ఉందన్నారు. ప్రస్తుతం మంజూరైన ఈ నిధుల లో రూ.14 కోట్లతో వర్షపు నీరు ప్రవహించే డ్రైన్ల నిర్మాణం చేపట్టడం జరుగు తుందని తెలిపారు. దేవీ థియేటర్ నుంచి కిష్టారెడ్డి లాండ్ వరకూ, వీరశివాజీ నగర్ నుంచి లారీ అసోసియేషన్, వ్యాపారసంగం నుంచి వీరశివాజీ నగర్, ఖబరస్థాన్ నుంచి వంశీహాస్పిటల్, వంశీహాస్పిటల్ నుంచి ఖలీల్ ఆటో ఎలక్ట్రికల్స్ వరకూ ఈ డ్రైన్లు నిర్మిస్తామన్నారు. అలాగే పోచమ్మగుడి చెరువు నుంచి పాత బస్టాండ్ రోడ్డు, ఓల్డ్ బస్టాండ్ రోడ్డు నుంచి గౌడ ఫంక్షన్ హాల్, లక్ష్మీనగర్ కాలనీ నుంచి శ్రీనివాసనగర్, చర్చి నుంచి ఊర చెరువు, కావేరమ్మపేట సర్వీస్ రోడ్డు నుంచి ఊరచెరువు వరకూ కూడా వర్షపు నీరు ప్రవహించే పెద్ద డ్రైన్లను నిర్మించడం జరుగుతుందని చెప్పారు.అలాగే 1 నుంచి 27 వరకూ ఉన్న మున్సిపల్ వార్డుల పరిధిలో మురికినీటి కాల్వలు, సిమెంటు రోడ్లను రూ.744 కోట్లతో నిర్మిస్తామని వివరించారు. ఇది కాకుండా అసంపూర్తిగా ఉన్న జడ్చర్ల మున్సిపాల్టీ భవన నిర్మాణాన్ని రూ.1.50 కోట్లతో పూర్తి చేస్తామని తెలిపారు.జడ్చర్ల పట్టణాభివద్ధికి నిధులను మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలకు అనిరుధ్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

యువకులలో ఐక్యమత్యం కోసమే 'వాలీబాల్ పోటీలు '

- కాంగ్రెస్ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి

నవ తెలంగాణ మిడ్జిల్



గ్రామీణ ప్రాంతాలలో ఉన్న యువకులు ఆటల పోటీల ద్వారా ఐక్యమత్యం పెరుగుతుందని ఆట పోటీలపై యువ కులలో నైపుణ్యత బయటికి వస్తుందని కాంగ్రెస్ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో తంగెళ్ల భాను ప్రకాశ్ రెడ్డి స్మారక ఉమ్మడి మిడ్జిల్ మండలం యువకులకు వాలీబాల్ పోటీలను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, క్రీడల ద్వారా యువకులలో స్నేహభావం పెరుగుతుందని తెలిపారు. ప్రతి యువ కుడు ఒక క్రీడారంగానే ఎంచుకొని ప్రతిరోజు సాధన చేయాలని సూచించారు. గెలుపు ఓట ములు సమానంగా తీసుకోవాలని ఇప్పుడు ఓటమి చెందిన వాళ్ళు భవిష్యత్తులో గెలవడానికి ప్రయత్నం చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ మిడ్జిల్ ఎంపీటీసీ సభ్యులు మహమ్మద్ గౌస్, ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు బాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బాలయ్య మల్లికార్జున్ రెడ్డి, బుచ్చయ్య, స్థానిక నాయకులు జాంగిరు , రామ్ గౌడు, ఉస్మాన్, శేఖర్ రెడ్డి, నర్సింలు గుప్త, పర్వతాలు, రాము, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

సహాయ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జాకారం విజయ్ కుమార్

నవతెలంగాణ- నవాబ్ పేట

సహాయ ఫౌండేషన్ నవాబ్ పేట మండల కార్యనిర్వహణ కమిటీ సమన్వయ కర్తగా జాకారం విజయ్ కుమార్ ను నియమిస్తూ సహాయ ఫౌండేషన్ వ్యవ స్థాపక అధ్యక్షులు టంకరి శివప్రసాద్ యాదవ్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు.నూతనంగా ఎన్నికైన జాకారం విజయ్ కుమార్ మాట్లాడుతూ సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా నాలుగు రాష్ట్రాలలో ఎవరు రక్తం లేకుండా చనిపోకూడదన్న ఉద్దేశంతో ప్రారంభించి ఎన్నో వేల మందికి రక్త దానాలు,తెల్ల రక్త కణాలదానాలు, ప్లాస్మా దానాలు, ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నటువంటి ఫౌండేషన్‌లో సభ్యులుగా నియమించడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు.తనపై నమ్మకం ఉంచి భాద్యతలు అప్పగించిన వ్యవస్థాపక అధ్యక్షుడు శివ ప్రసాద్ కు ధన్యవాదాలు తెలిపారు.

చట్టాలను వినియోగించుకోవాలి



నవతెలంగాణ- వనపర్తి

మెరుగైన సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వాలు తీసుకొస్తున్న చట్టాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని లోక్ అదాలత్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ బాల నాగయ్య అన్నారు. గురువారం వనపర్తి పట్టణ సమీపంలో శ్రీనివాస్‌పురంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్ ఆధ్వర్యంలో పేద, మహిళ ,వృద్ధుల తదితర వర్గాల ప్రజ లకు ఉచిత న్యాయ సేవలు ప్రవేశపెట్టారన్నారు. అవసరమైన వారు ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు డి.కృష్ణయ్య, ఎం.ఆంజనేయులు, ఎం.రఘు, సఖికేంద్ర నిర్వాహకురాలు కవిత, మహిళా చట్టాలు గృహహింస తదితర చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో లోక్ అదాలత్ సంస్థ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలకు మినీ ట్యాంక్‌బండ్ ముస్తాబు

నవతెలంగాణ- వనపర్తి



వనపర్తి పట్టణంలోని నల్ల చెరువు(మినీట్యాక్‌బండ్) దసరా ఉత్సవాల కోసం ముస్తాబవు తోంది. దసరా రోజున వనపర్తి సంస్థానాధీశులు రాజారామేశ్వరరావు, ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు వనపర్తి పుర ప్రముఖులు దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పట్టణ పురవీదుల గుండా అమ్మవారి విగ్రహం శోభాయాత్ర నిర్వహిస్తూ నల్ల చెరువువద్దకు చేరుకొని అక్కడ జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అందుకుగాను నల్లచెరువు మినీట్యాంక్ బండ్‌ను సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ముస్తాబు పనులను నందిమల్ల చంద్ర మౌళి, చిన్న రవి, అస్లాం, యువజన కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయుధ పూజ



ఆయుధాలకు పూజ చేస్తున్న ఎస్పీ గిరిధర్ దంపతులు

నవతెలంగాణ- వనపర్తి

దుర్గాష్టమిని పురస్కరించుకొని గురువారం జిల్లా పోలీసు కార్యాల యంలో ఆయుధపూజ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ రావుల గిరిధర్ సతీసమేతంగా సాయుధ దళ పోలీసుకార్యాలయంలో ఆయుదాలు, వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ జిల్లా పోలీసు అధికారు లు, సిబ్బందికి, జిల్లా ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సాయుధ దళ అదనపు ఎస్పీ వీరారెడ్డి, వనపర్తి డీఎస్పీ, వెంకటేశ్వరరావు, సాయదదళ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, అప్పలనాయుడు, వన పర్తి సీఐ నాగభూషణరావు, వనపర్తి పట్టణ ఎస్సైలు జయన్న, రామరాజు, స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు నరేష్, శివకుమార్, రిజర్వ్ సబ్‌ఇన్‌స్పెక్టర్లు సురేందర్, మగ్దూంబారి, సాయుధ దళ, జిల్లా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

చెరుపల్లి సీతారాములుకు మాతృవియోగం

- సంతాపం ప్రకటించిన సీపీఎం జిల్లా కమిటీ

నవతెలంగాణ-వనపర్తి



సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు మాతృమూర్తి చెరుపల్లి లక్ష్మమ్మ (96) గురువారం హైదరాబాదులో మృతి చెందారు. ఆమె మృతిపై సీపీఎం వనపర్తి జిల్లా కమిటీ గురువారం ఒక ప్రకటనలో సంతాపం ప్రకటించింది. ఈ సందర్భంగా చెరుపల్లి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ. జబ్బార్ తెలిపారు.

ఎల్ఆర్ఎస్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

నవతెలంగాణ-వనపర్తి



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ త్వరగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన కలెక్టరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో మున్సిపల్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఇప్పటి వరకు పరిష్కరించిన ఎల్ఆర్ ఎస్ దరఖాస్తులు, ఇంకా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు కార్యాచరణ ప్రారంభించాలన్నారు. జిల్లాలోని రెవెన్యూ, నీటిపారుదల శాఖ, టౌన్ ప్లానింగ్ అధికారులు వారి లాగిన్ పరిధిలో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలించి నిబంధనల ప్రకారం ఉన్న లేఔట్ల క్రమ బద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని, లాగిన్ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రూపొందించిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని పకడ్బందీగా అమ లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి యూనిట్ల గ్రౌండింగ్‌కు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. స్వశక్తి మహిళా సంఘాలకు ప్రస్తుత సంవత్సరం నిర్దేశించిన బ్యాంకు లింకేజ్ రుణాలను సకా లంలో అందించాలన్నారు. ఈ సమావేశంలో వనపర్తి మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మానసిక దృఢత్వంతో మెలగాలి



సదస్సులో మాట్లాడుతున్న సైక్రియాటిస్ట్ పుష్పలత

నవతెలంగాణ- వనపర్తి

కోర్టు ఉద్యోగులు, సిబ్బంది మానసిక దృఢత్వంతో మెలగాలని సైక్రియాటిస్ట్ పుష్పలత సూచించారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవ సందర్భంగా వనపర్తి జిల్లా కోర్టు సముదాయంలో జిల్లా జడ్జి రజిని ఆధ్వర్యంలో జిల్లాలోని కోర్టుల పరిధిలో పనిచేస్తున్న సిబ్బందితో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సైకియాట్రిస్ట్ పుష్పలత మాట్లాడుతూ పని చేసే చోట మానసికంగా ఆరోగ్యంగా ఉండాలని, ఇలాంటి మానసిక ఆందోళనలు ఉన్న మనో నిబ్బరంతో, ఉన్న మానసిక సమస్యను సహోద్యోగులతో చర్చిస్తే సగం మానసిక బాధ తొలగిపోతుందన్నారు. మానసిక ప్రవర్తనలో మార్పు వచ్చిన వెంటనే మానసిక వైద్య నిపుణులను సంప్రదించాలని, టెలి మానస్ టోల్ ఫ్రీ నెంబర్ 14416 కు కాల్ చేసి మానసిక సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ యోగ, ధ్యానం, సత్ప్రవర్తన, విశ్రాంతి, మంచి ఆహారం తీసుకుంటూ మానసిక ఆరోగ్యంతో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ జడ్జిలు జానకి, రవికుమార్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గోవింద్ యాదవ్, జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్లు శ్రీనివాస్ కొండ, మహేశ్వరాచారి తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో పాల్గొన్న కోర్టు సిబ్బంది

ఆడపిల్ల ఆత్మగౌరవం

బతుకమ్మ పండుగ

- ఐద్వా జిల్లా కార్యదర్శి లక్ష్మి
- ఘనంగా బతుకమ్మ వేడుకలు



బతుకమ్మలతో అఖిల భారత ప్రజా తంత్ర మహిళా సంఘం సభ్యులు

నవతెలంగాణ- వనపర్తి

ఆడపిల్ల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ.లక్ష్మి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని భగత్‌సింగ్‌నగర్ కాలనీలో గురువారం అఖిల భారత ప్రజా తంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సృష్టికి మూలమైన మహిళను అగ్రభాగాన నిలిపే పండుగ బతుకమ్మ అని, ఆడపిల్లల సంబురం ఈ వేడుకలన్నారు. అయితే బంధాలన్నీ ఆధునికతలో కొట్టుకుపోతున్న సమాజంలో మనం బతుకుతున్నామన్నారు. ఈ యాంత్రిక సమాజంలో ఆమె వేదన, బాధ, దు:ఖం, సుఖం, సంతోషం పంచుకునే వారే కరువయ్యారన్నారు. ఆ లోటును కాస్తైనా భర్తీ చేసేదే ఈ పండుగ అన్నారు. ఆడ పిల్లను పుట్టనిధాం.. బ్రతకనిద్దాం.. చదవ నిద్దాం అంటూ జరుపుకొనే పండుగ ఇదని, కానీ ఆడపిల్ల మనుగడ ప్రశ్నార్థకంగా మిగలడం విషాదకరమన్నారు. దేశం గుండె జల్లుమనిపించిన కోలకత్తా డాక్టర్ ఘటన దీనికి ఓ నిదర్శ నమన్నారు. ఈ సమాజంలో మహిళ అడుగడుగునా వివక్షకు గురవుతూనే ఉందన్నారు. లింగ నిర్ధారణ చట్టరిత్యా నేరమని తెలిసినా కొనసాగుతూనే ఉన్నదన్నారు. ఆ కారణంగా స్త్రీ,పురుష నిష్పత్తిలో ఊహించని తేడా వస్తోందన్నారు. ఇప్పటికే వివాహానికి ఆడపిల్లలు దొరక్క ఇబ్బంది పడుతున్న వారిని మనం చూస్తున్నామన్నారు. వీటన్నిం టినీ పరిశీలిస్తే ప్రభుత్వాలు చెబుతున్న మహిళా సాధికారత కేవలం ఉపన్యాసాలకే పరిమితమని స్పష్టమవు తోందన్నారు. బతుకమ్మ పండుగ వచ్చిందంటే ఆడపచుకులకు చీరలు పంచిపెట్టి చేతులు దులుపుకోవడంలో ప్రభుత్వాలు తలమునకలవుతున్నాయన్నారు. మహిళలను ఓటు బ్యాంకుగా మార్చు కునేందుకు పండుగలను సైతం ఓ ఎరగా వాడు కుంటున్నాయన్నారు. 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..బతికేది ఎట్టమ్మ ఉయ్యాలో' అంటూ దశాబ్దాలుగా పాడుకుంటున్నా ఆ ప్రశ్నకు సమాధానం నేటికీ దొరకలేదన్నారు. ఇక 'బేటీ బచావో..బేటీ పడావో' అంటూ గొప్పగా ప్రచారం చేసుకుంటున్న బీజేపీ నినాదాలు వింటూ మురిసిపోవడానికి తప్ప ఎందుకూ పనికి రావడం లేదన్నారు. మహిళల రక్షణ ప్రభుత్వాల ప్రధాన బాధ్యతగా ఉండాలన్నారు. పాఠశాల విద్య నుండే మహిళా సమానత్వంపై విద్యార్థుల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ బతుకమ్మ పండుగ సాక్షిగా నిజమైన మహిళా సాధికారత దిశగా పాలకుల విధానాలు ఉండాలన్నారు. నడిచే బతుకమ్మలకు రక్షణ కల్పించాలన్నారు. అప్పుడే నిజమైన బతుకమ్మ సంబురమని అన్నారు. అనంతరం ఐద్వా సభ్యులు, కాలనీ వాసులు తీరొక్క పూలతో చేసిన బతుకమ్మలతో ఆడిపాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐద్వా అధ్యక్షురాలు గద్వాల సాయిలీల, కోశాధికారి కవిత, సహాయ కార్యదర్శిలు ఉమా, రేణుక, సుగుణమ్మ, రేణుక, కమల, బాలకిష్టమ్మ, రక్షిత వసంత, రేణుక జయమ్మ, కాలనీవాసులు చిన్నారులు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో...

ఆత్మకూరు: పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయం ఆవరణలో గురువారం అంగన్‌వాడీ కార్యకర్తలు బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అంగన్‌వాడీ సిబ్బంది రంగురంగుల పూలతో తయారు చేసిన బతుకమ్మలతో ఐసీడీఎస్ కార్యాలయానికి చేరుకొని గౌరీ దేవికి ప్రత్యేక పూజలు చేసి బతుకమ్మ పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీలత, పట్టణ, మండల పరిధిలోని వివిధ కేంద్రాల అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

మదనపురం మండలంలో..

మదనాపురం: మండలం కొన్నూరు గ్రామంలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలతో ఆలయం వద్దకు చేరుకొని గౌరీదేవికి పూజలు నిర్వహించిన బతుకమ్మ పాటలతో ఆడిపాడారు. ఈ ఫెండ్స్ యువజన సంఘం సభ్యులు అందంగా అలంకరించిన బతుకమ్మలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు గూడుషా, మహేష్ యాదవ్, కిరణ్ కుమార్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో బతుకమ్మలతో అంగన్‌వాడీ సిబ్బంది



మదనాపురం మండలం కొన్నూరు గ్రామంలో...

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ- వనపర్తి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరూ తమ విధులతో పాటు, ఆరోగ్యంపైనా దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్లోని ప్రజావాణి హాలులో ఐడిఓసిలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బందికి జిల్లా వైద్య శాఖాధికారి జయచంద్ర మోహన్ ఆధ్వర్యంలో ఆరోగ్యంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ ఆరోగ్యం ప్రాముఖ్యతను తెలియజేశారు. ఆరోగ్యం, దాన్ని కాపాడుకోవాల్సిన ప్రాముఖ్యతను, జీవనశైలి, ఆహారపు అలవాట్లను తెలుపుతూ ప్రెజెం టేషన్ ఇచ్చారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై దృష్టి సారించాలని చెప్పారు. నిత్యం వ్యాయా మం కోసం కొంత సమయాన్ని కేటాయించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఆరోగ్యంగా ఉంటేనే మనం ఏదైనా చేయగలమని సూచించారు. ఇప్పుడు మనం అవలంభించే అలవాట్లే వృద్ధాప్యంలో మన ఆరోగ్యాన్ని నిర్దే శిస్తాయని చెప్పారు. శారీరక ఆరోగ్యం మాత్రమే కా కుం డా, మానసిక ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవా లన్నారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నిత్య జీవితంలో ఉండే ఒత్తిడులను ఎదుర్కొ నేందుకు ఆరోగ్యంగా ఉండటం ఎంతో ముఖ్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన జిల్లా అధికారులు

దుర్గాదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

నవతెలంగాణ-పెబ్బేరు



దేవి శరన్నవరాత్రోత్స వాలు పెబ్బేరు పురపాలక కేంద్రంలో వైభవంగా కొన సాగుతున్నాయి. పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో నెలకొల్పిన అమ్మవారు గురువారం దుర్గాదేవి అవ తారంలో భక్తులకు దర్శన మిచ్చారు. ఈ సందర్భంగా దుర్గా మాతకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్న దానం చేశారు.

ఆత్మకూరు మండలంలో..

ఆత్మకూరు మండల పరిధిలోని రేచింతల గ్రామంలో నవరాత్రోత్సవాల సందర్భంగా ప్రతిష్టించిన దుర్గాదేవిని ప్రత్యేక అలంకరణలో పూజలు చేశారు. మాజీ సర్పంచ్ సరోజ రాఘ వేందర్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తు ల కు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పాల్గొన్నారు.



అమ్మవారిని దర్శించుకుంటున్న మాజీ సర్పంచ్ సరోజా రాఘవేందర్

ప్రతి ఇంటికి తాగునీరందించాలి

- మిషన్ భగీరథ ఎస్ఈ వెంకటరమణ



నీటి సహాయకులకు శిక్షణ పత్రాలు అందజేస్తున్న అధికారులు

నవతెలంగాణ-మదనాపురం

గ్రామాల్లో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరందించాలని, నీటి విడుదలలో అవకతవకలు జరిగితే చర్యలు తప్పవని ఎస్ఈ వెంకటరమణ నీటి సరఫరా సహాయకులకు సూచించారు. మదనాపురం మండల కేంద్రంలో నాలుగు రోజులుగా మంచి నీటి సహాయకులకు ఇస్తున్న శిక్షణ గురువారం ముగిసింది. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ పంప్ హౌజ్ వద్ద ఫిల్టర్ బెడ్స్ చెక్ చేసుకోవాలని సూచించారు. ప్రత్యేకంగా ల్యాబ్ టెక్నీషియన్లు నీటి టెస్టింగ్ సరిగా చేయాలన్నారు. నీటి విడుదల అనంతరం నీటి సహాయకులు ప్రజల ఇండ్ల వద్దకు వెళ్లి పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం వారికి శిక్షణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో డీఈఈ జైపాల్ రెడ్డి, ఎంపీడీఓ ప్రసన్న కుమారి, ఏఈఈలు శివానంద్, రుకేందర్‌రెడ్డి, వినోద్ కుమార్, సిబ్బంది వెంకటయ్య, ల్యాబ్ టెక్నీషియన్లు అశోక్, అంజి, ప్రవీణ్ ఆయా గ్రామాల మంచి నీటి సహాయకులు పాల్గొన్నారు.

షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ

డిప్యూటీ డైరెక్టర్‌కు సన్మానం



డిప్యూటీ డైరెక్టర్‌ను సన్మానిస్తున్న కానుగడ్డ యాదయ్య

నవతెలంగాణ- మహబూబ్‌నగర్

షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ డిప్యూటీ డైరెక్టర్‌గా నియమితులైన కొన్నింటి సుదర్శన్‌ను మాలమహానాడు నాయకులు ఘనంగా సన్మానించారు. గురువారం మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కానుగడ్డ యాదయ్య, మహబూబ్‌నగర్ జిల్లా సహాయ కార్యదర్శి గోకం చెన్నయ్య డిప్యూటీ డైరెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ నుంచి సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని అన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

నవతెలంగాణ- వీపనగండ్ల



రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా వికలాంగుల విభాగం అధ్యక్షుడు సూర్య వంశం భానుకుమార్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భాను కుమార్ మాట్లాడుతూ చైర్మన్ ముత్తునేని వీరయ్య నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ఎంతో కృషి చేశాన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో వికలాంగులకు అనేక సంక్షేమ పథకాల అమలు చేయడంలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం నాయకులు మహేష్, సుదర్శన్, బీచుపల్లి, రమేష్, రాముడు, ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.



మత్తు పదార్థాలతో మానసిక రోగులవుతున్నారు

• సీనియర్ సివిల్ జడ్జి, డీఎస్ఎస్ఏ సెక్రటరీ బి.సబిత

నవతెలంగాణ-కందనూలు

ప్రతి ఒక్కరూ మానసిక రోగులుగా మారడానికి ప్రధానంగా మత్తు పానీయాలే ప్రధాన కారణమని జిల్లా న్యాయ సేవా సంస్థ(డీఎల్ఎస్ఏ) సెక్రెటరీ, సీనియర్ సివిల్ జడ్జి బి.సబితా పేర్కొన్నారు. గురువారం అంతర్జాతీయ మానసిక రోగుల దినోత్సవం సందర్భంగా జిల్లా ఆస్పత్రిలో సమావేశం నిర్వహించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రఘు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన న్యాయమూర్తి మాట్లాడుతూ నేటి భావి భారత పౌరులు మత్తు పానీయాలు అలవాటు చేసుకుని మానసిక రోగులుగా మారి తమ బంగారు భవిష్యత్తు చీకటిమయం చేసుకుంటున్నారన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు పడిన వారు మహిళలపై అత్యాచారాలు, అఘాయిత్యాలు, తాగిన మైకంలో తోటి వ్యక్తులతో ఘర్షణలకు దిగి నేరాలకు పాల్పడుతున్నారన్నారు. చిన్న వయస్సు నుండి యువత పదార్థాలకు బానిసలు కావడం వల్ల మానసిక ప్రశాంతతను కోల్పోయి మానసిక రోగులుగా మిగిలిపోతున్నారన్నారు. వీటితోపాటు ప్రధానంగా సెల్ ఫోన్ వాడకం ప్రతి ఒక్కరి జీవితంలో ఆటంకంగా మారింది, పుట్టిన పిల్లల నుండి వృద్ధుల వరకు సెల్ ఫోన్ వాడకం నిత్య కృత్యమైందన్నారు. మారిన జీవనశైలి యాంత్రిక జీవన విధానంతో ప్రతి ఒక్కరూ మానసిక ప్రశాంతతను కోల్పోయి మానసిక రోగులుగా మారుతున్నారన్నారు. ఈ సమస్యను అధిగమించాలంటే ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా వ్యాయామం, యోగా, తోటి వారితో స్నేహం చేయడం అలవాటు చేసుకుంటే ఈ సమస్యను పూర్తిగా నివారించే అవకాశముందన్నారు. అనంతరం ఆస్పత్రిలోని రోగులకు పండ్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఆస్పత్రి వైద్యులు రవి శంకర్, డాక్టర్ వెంకట దాస్, డాక్టర్ శ్రీనివాసులు, మానసిక వైద్యురాలు అంబుజ, న్యాయవాదులు మధుసూదన్ రావు, బ్రహ్మేశ్వర్, శ్యాం ప్రసాద్ రావు, రాంబాబు, బి.రామచంద్ర కుమార్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికులు పండుగకు పస్తులే

• సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్



నవతెలంగాణ-పెంట్లవెల్లి

గ్రామపంచాయతీ వర్కర్లకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో పెంట్లవెల్లి ఎంపీడీవో కార్యాలయం ముందు గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జూనియర్ అసిస్టెంట్ రామచంద్రుడికి అందించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు పండుగకు పస్తులేనా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం అంటే ఇదేనా అని ప్రభుత్వంపై మండిపడ్డారు. గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలల నుండి వేతనాలు రాక అనేక ఇబ్బందులు పడుతూ జీవనం కొనసాగిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల హక్కులకై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలు నిర్వహించి తమ హక్కులను సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి చిట్టెమ్మ, యూనియన్ నాయకులు లక్ష్మి, బాలరాజు, కాసిం, ఈశ్వరమ్మ, రామస్వామి, శాలమ్మ, చందు, చెన్నమ్మ, పద్మ, చిన్న నరసింహ, అమ్ములమ్మ, రజిత తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

• ఎంప్లాయిస్ వాయిస్ పత్రిక ఎడిటర్ కె.వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-ఊరుకొండ



కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని.. కార్మికులకు కష్టానికి తగిన వేతనం అమలు చేయని పక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఎంప్లాయిస్ వాయిస్ పత్రిక ఎడిటర్ కె.వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల కేంద్రంలో మండల సీఐటీయూ ప్రథమ మహాసభను మండల కన్వీనర్ పరశురాములు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.ఆంజనేయులు, ఆర్.శ్రీనివాసులు, ఎంప్లాయిస్ వాయిస్ పత్రిక ఎడిటర్ కె.వెంకటేశ్వర్లు పాల్గొని ప్రసంగించారు.. మహాసభకు ఆశ వర్కర్లు, గ్రామపంచాయతీ కార్మికులు, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు, మిషన్ భగీరథ కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ కల్వకుర్తి మండల అధ్యక్షులు మహేష్, వివిధ రంగాల మండలం నాయకులు చంద్రయ్య, బాలస్వామి, జ్యోతి, ఆంజనేయులు, మల్లమ్మ, ప్రభావతి, నర్మద, కృష్ణయ్య, తిరుపతమ్మ నీలకంఠం రాములు, షఫీ, సరస్వతి, జానకమ్మ పాల్గొన్నారు.

840 కేజీల నల్ల బెల్లం పట్టివేత



నవతెలంగాణ-వెల్దండ

మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో జైలో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 840 కేజీల నల్ల బెల్లం పట్టివేసినట్లు ఎన్ఫోర్స్‌మెంట్ సీఐ వెంకటేశ్వర్ రెడ్డి, కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి తెలిపారు. పక్క సమాచారం మేరకు చారకొండకు చెందిన కాట్రవత్ రమేష్ హైదరాబాద్ పట్టణంలోని బేగం బజార్ నుండి అచ్చంపేట మండలం సిద్ధాపూర్‌కు 28 బస్తాలలో 840 కేజీల నల్ల బెల్లం, 40 కేజీల పట్టిక, 10 లీటర్ల నాటూ సారా తరలిస్తుండగా వెల్దండ స్టేజి వద్ద రైడ్ చేసి నిందితుడిని పట్టుకొని బెల్లం, పట్టిక, సారాతో పాటు మహీంద్రా జైలో వాహనం స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ దాడులలో ఎస్ఐ సృజన్, సిబ్బంది రామకృష్ణారెడ్డి, జనార్దన్ రెడ్డి, మనిందర్, పరిశురం, తాజుద్దీన్ ఉన్నారు.

ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీ



నవతెలంగాణ-బిజినపల్లి

మండలంలో ఫర్టిలైజర్ దుకాణాలు మండల వ్యవసాయ అధికారి పాలెం గ్రామంలోని శ్రీ సాయిరాజ నారాయణ, ఆగ్రో రైతు సేవ కేంద్రాలు తనిఖీ చేశారు.అదేవిధంగా మల్లికార్జున ఫెర్టిలైజర్స్ బిజినపల్లి, ఆగ్రో రైతు సేవ కేంద్రం లట్టుపల్లి, జయశ్రీ ట్రేడర్స్ వట్టెం గ్రామాల్లో ఎరువుల దుకాణాలు తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా స్టాక్ రిజిస్టర్లు, ఎరువులను పరిశీలించారు. డీలర్లు ఎరువులు పాస్ మిషన్ ద్వారానే విక్రయించాలని తెలిపారు. రైతులు కచ్చితంగా ఎరువులు కొనుగోలుకు వచ్చినప్పుడు ఆధార్ కార్డు తీసుకురాగలరు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో60.48ఎంటీ యూరియా నిలువలు ఉన్నాయి, రైతు సేవా కేంద్రంలో 48ఎంటీ యూరియా ఉంది. ప్రవేట్ డీలర్ల దగ్గర 178.215ఎంటీ యూరియా నిలువలున్నాయి. బిజినపల్లి మండలంలో మొత్తం యూరియా నిలువలు 286.695ఎంటీ ఉంది.74.75మీడీఏపి, 61.15ఎంటీ ఎంఓపి, ఎన్‌పికె 263.9ఎంటీ టాప్ 20 బయ్యర్స్ అనగా అధికంగా ఎరువులు కొనుగోలు చేసిన ముగ్గురు రైతులతో లట్టుపల్లిలో ఎంక్వయిరీ నిర్వహించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు వానకాలంలో పంట నమోదు చేసిన పంటలను వట్టెంలో వెరిఫికేషన్ చేశారు.

మానసిక ఆరోగ్యంతోనే సంపూర్ణ ఆరోగ్యం

• జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిని డా. కె.వి.స్వరాజ్యలక్ష్మి

నవతెలంగాణ-కందనూలు



ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం, ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ప్రాంగణంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిని డా.స్వరాజ్య లక్ష్మి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని డా.స్వరాజ్య లక్ష్మి మాట్లాడుతూ మానసిక సమస్యలను ముందస్తుగా గుర్తిస్తే ప్రాథమిక స్థాయిలోనే నివారించవచ్చని, వ్యక్తుల ప్రవర్తనలో మార్పులను గమనించి చికిత్స చేయించడంలో కుటుంబ సభ్యులు పాత్ర ముఖ్యమన్నారు. ప్రజలలో అవగాహ న కొరకు ప్రతి సంవత్సరం అక్టోబర్ 10న ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం నిర్వహిస్తారని, ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ సంవత్సరం థీమ్ – 'పనిచేసే చోట మానసిక ఆరోగ్యం' – అనే అంశంతో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం నిర్వహించాలని సూచించారు. ప్రస్తుత జీవన శైలిలో, ఉరుకుల పరుగుల జీవితంలో వయసుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరూ మానసిక వత్తిడికి గురవుతున్నారన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డా.వెంకట్ దాస్, ప్రోగ్రాం అధికారులు డా.రవి కుమార్ నాయక్, డా.శ్రీనివాసులు, డా.కృష్ణ మోహన్, వైద్య అధికారులు, సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

స్మార్ట్ ఫోన్‌లో ఉపాధి హామీ వివరాలు

• జన్‌మన్‌రేగా యాప్‌తో కూలీలకు మేలు

నవతెలంగాణ-అచ్చంపేట

దేశవ్యాప్తంగా వలసలు నివారించి పేదలకు ఉన్న ఊర్లో ఉపాధి కల్పించాలని దేశవ్యాప్తంగా సీపీఐ(ఎం) పార్టీ, వామపక్ష పార్టీలు డిమాండ్ చేయడంతో కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం అమలు చేయడం జరుగుతుంది. ఈ పథకాన్ని పటిష్టం చేయడానికి అనేక మార్పులు జరుగుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త ఆధ్వర్యంలో పథకాన్ని కొనసాగిస్తున్నాయి. బ్యాంకులలో, పోస్ట్ ఆఫీస్‌ల లో కూలీలకు కూలీ డబ్బులు ఖాతాలలో జమ చేయడం జరుగుతుంది. ఉపాధి పథకంలో పారదర్శకతకు పెద్దపీట వేయాలని లక్ష్యంతో ప్రభుత్వం జన్‌మన్‌రేగా నూతన యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఉపాధి హామీ పథకం కింద ప్రతి 15 రోజులకు ఒకసారి కూలీ డబ్బులను కూలీల ఖాతాలో జమ చేయడం జరుగుతుంది. కొందరి కూలీలకు డబ్బులు ఖాతాలో జమ కావడం లేదు. ఎందుకు కావడం లేదో కూలీలకు తెలియడం లేదు. అధికారుల చుట్టూ, మండల పరిషత్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. కూలీల ఇబ్బందులను గమనించిన ప్రభుత్వం జన్‌మన్‌రేగా యాప్‌లో స్మార్ట్ ఫోన్‌లోనే ఉపాధి పథకానికి సంబంధించి పూర్తి వివరాలు పొందుపరిచారు. ఈ యాప్ ద్వారా కూలీలకు



మేలు జరుగుతుంది. ప్రతి ఇంట్లో స్మార్ట్ ఫోన్ ఉంటుంది. ఉపాధి హామీ పథకం సంబంధించి పూర్తి సమాచారం తెలుసుకోవచ్చు. ప్లే స్టోర్ నుంచి జన్‌మన్‌రేగా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. కూలీల హాజరు, కూలీ డబ్బులు నగదు జమ వివరాలలో ఆప్షన్‌లో కనిపిస్తాయి. రాష్ట్రంలోని జిల్లా, మండలం, గ్రామపంచాయతీ, ఉపాధి హామీ కార్డు నెంబరు లేదా కుటుంబ గుర్తింపు సంఖ్య నమోదు చేస్తే వివరాలు మీ ముందు కనిపిస్తాయి. ఎన్ని రోజులు పని చేసాము..! ఎన్ని డబ్బులు ఖాతాలో జమయ్యాయి..! పూర్తి వివరాలు కనిపిస్తాయి. డబ్బులు జమ కాకపోతే కారణాలు ఎందుకు కాలేదు. కారణం అక్కడ కనిపిస్తాయి. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఉపాధి హామీ పథకంలో చేపట్టే పనుల సమాచారం అక్కడక్కడ జరుగుతున్న అక్రమాలపై ఈ యాప్ ద్వారా ఫిర్యాదు అవకాశాలు కూడా చేయవచ్చు. నాగర్‌కర్నూలు జిల్లాలో 20 మండలాలు, 461 గ్రామపంచాయతీలున్నాయి. వీటి పరిధిలో 1,10,000 జాబ్ కార్డులున్నాయి. ఇటీవల అచ్చంపేటలో అన్ని గ్రామ పంచాయతీలలో గత ఏడాది జరిగిన ఉపాధి పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించారు. ప్రజా వేదిక ద్వారా వివిధ గ్రామాలలో గుర్తించిన అభ్యంతరాలను సోషల్ ఆడిట్ సిబ్బంది వివరించారు.

జన్‌మన్‌రేగా యాప్‌పై అవగాహన కల్పించడం లేదు..

చాలామంది కూలీల దగ్గర స్మార్ట్ ఫోన్లు ఉన్నాయి. ఇప్పటికీ కూలీల డబ్బుల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. జన్‌మన్‌రేగా యాప్ పైన కూలీలకు అవగాహన కల్పించడంలో ఆయా మండలాల ఉపాధి అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. గ్రామాలలో జన్‌మన్‌రేగా యాప్‌పై అవగాహన కల్పిస్తే కూలీలు చైతన్యవంతులవుతారు. గ్రామాలలో యాప్ పైన అవగాహన కలిగించాలని జిల్లా డీఆర్డీఏ అధికారులు, ఆయా మండలాల ఏపీఎం, ఎంపీఓలకు ఆదేశాలు జారీ చేయవలసిన అవసరం ఉంది.

డిజిటల్ ఫ్యామిలీ కార్డ్ సర్వే పైలెట్ ప్రాజెక్టు పూర్తి

• నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

పైలెట్ ప్రాజెక్టు ద్వారా చేపట్టిన కుటుంబ డిజిటల్ కార్డుల సర్వేను ప్రామాణికంగా తీసుకొని,ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో నిర్వహించే కుటుంబ డిజిటల్ కార్డుల సర్వే ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సంసిద్ధంగా ఉండాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు కె.సీతారామారావు, దేవ సహాయంలతో కలిసి ఆర్డీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులతో డిజిటల్ కార్డుల సర్వేపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఫ్యామిలి డిజిటల్ కార్డుల జారీకి సంబంధించి ఉత్తర్వుల ప్రకారం జిల్లాలో పైలట్ ప్రాజెక్టు ద్వారా చేపట్టినా కుటుంబ డిజిటల్ కార్డుల సర్వేను పకడ్బందీగా పూర్తి చేయడం జరిగిందనిన్నారు. పైలెట్ ప్రాజెక్టు ద్వారా నిర్వహించిన డిజిటల్ కార్డుల సర్వే ప్రక్రియలో గుర్తించిన సమస్యలు, కుటుంబ వివరాల నమోదు తదితర వివరాలపై అధికారులతో ప్రత్యేకంగా చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీల్లో నిర్వహించే కుటుంబ డిజిటల్ కార్డుల సర్వేను పైలెట్ ప్రాజెక్టు ద్వారా చేపట్టిన డిజిటల్ కార్డుల సర్వేను ప్రామాణికంగా తీసుకొని జిల్లాలో విజయవంతంగా డిజిటల్ కార్డుల ప్రక్రియను పూర్తి చేసేందుకు అధికారులు పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉండాలని అధికారులు ఆదేశించారు.





• ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వం కల్పించిన మౌళిక వసతులను పూర్తిస్థాయిలో వినియోగిస్తూ ప్రజలకు మెరుగైన సేవలందించాలని వైద్య సిబ్బందిని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. గురువారం నాగర్‌కర్నూల్ మండలంలోని పెద్ద ముద్దునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ ఆస్పత్రిలోని పేషెంట్లను ఎక్కడి నుంచి వచ్చారు. వైద్యం సరిగా అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఫార్మసీ భాగంలో మందులు అన్ని ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది సకాలంలో విధులకు చేరుకోవాలని, పేషెంట్లు ఎడల సౌమ్యంగా మాట్లాడాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. రోజుకు ఎంత మంది ఓపి పెషంట్లు వస్తారని మెడికల్ ఆఫీసర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఒపి పెషంట్ల సంఖ్యను పెంచేలా ఆశా వర్కర్లు ఇంటింటికి వెళ్లి అందించే వైద్యసేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆరోగ్య కేంద్రంలో అందించే వైద్య సేవల రికార్డుల గురించి అడిగి రిజిష్టర్లను పరిశీలించారు. ప్రసవాల సంఖ్య, వ్యాక్సినేషన్, ఇమ్యూనైజేషన్ గురించి అడిగి వాటి నమోదు రిజిష్టర్లను తనిఖీ చేసారు. రిజిష్టర్లలలో ఎప్పటి రికార్డులను అప్పుడే నమోదు చేయాలని రిజిష్టర్లలలో ఖాళీలు ఉండకూడదన్నారు. జ్వరాలు ఎక్కువగా విస్తరిస్తున్నందున జ్వరంతో వచ్చే పేషంట్లకు తప్పనిసరిగా పరీక్షలు నిర్వహించాలని కలెక్టరు సూచించారు.

పోలీస్ వాహన, ఆయుధ పూజలు

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్



జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్‌లో దసరా పండుగ సందర్భంగా పోలీస్ వాహన, ఆయుధాలకు ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ గురువారం పూజలు నిర్వహించారు. దేశవ్యాప్తంగా శనివారం నిర్వహించబోయే విజయదశమి (దసరా) పండుగ సందర్భంగా పోలీసులు తమ వాహనాలకు, ఆయుధాలకు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ సిహెచ్.రామేశ్వర్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ టి.భరత్, డీఎస్పీ శ్రీనివాస్, సీఐ కనకయ్య, అడ్మిన్ ఆర్ఐ జగన్, ఎంటిఓ ఆర్ఐ రాఘవరావు, ఎస్సై గోవర్ధన్, ఆర్ఎస్ఐ గౌస్ పాషా, ఆర్టీవో కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ దృష్టి దినోత్సవం

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కూచిపుల్ల రామచంద్రారెడ్డి కంటి చికిత్స కేంద్రం ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ దృష్టి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కో-ఆర్డినేటర్ రాజు, స్థానిక ఏఎస్ఐ బాల నారాయణ పాల్గొన్నారు. అనంతరం స్థానికంగా ఉన్న కంటి చికిత్స కేంద్రంలో ఏఎస్ఐ బాల నారాయణ కంటి చికిత్సను చేయించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుత టెక్నాలజీలో పలు మార్పులు జరిగాయని, పరికరాలను అమర్చామని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. చికిత్స చేయించుకునే వారికి ఉచితంగా చికిత్స చేయబడుతుందని, ప్రజలు దీని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు వి.సత్యం, నాగమ్మ, కురుమయ్య, పి.నాగరాజు, నరేష్, సురేష్, హాజీ, తగిలి వెంకటస్వామి, మాజీ ఉపసర్పంచ్ మల్లేష్ యాదవ్, భరత్ కుమార్ గౌడ్, కాజా, లక్ష్మణ స్వామి, తగిలి కురుమయ్య, సూపర్వైజర్ వెంకటయ్య, వీ.టి సామియా, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'పార్ట్ టైం స్వీపర్లు పండుగకు పస్తులేనా'..

నవతెలంగాణ-అచ్చంపేట

ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న పార్ట్ టైం స్వీపర్లు పండుగకు పస్తులు ఉండాల్సిందేనా అంటూ స్వీపర్లు ఆందోళన చెందుతున్నారు. నాలుగు నెలల జీతాలు పెండింగ్‌లో ఉన్నాయని, దసరా పండుగకు ఇస్తారని ఆశతో ఎదురుచూస్తున్నారు. నాగర్‌కర్నూలు జిల్లాలో 280 మంది పార్ట్ టైం స్వీపర్లు ఉన్నారు. 1989లో పంచాయతీరాజ్ విభాగంలో పార్ట్ టైం పేపర్లను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం నెలకు రూ.5200 చొప్పున వేతనాలు చెల్లిస్తున్నారు. మరి కొందరికి నెలకు కేవలం రూ.1600 మాత్రమే చెల్లిస్తున్నారు. అచ్చంపేట డివిజన్‌లో 150 మంది ఉన్నారు. ఇచ్చే కొద్ది గౌరవ వేతనం అయిన ప్రతినెల ఇస్తే బాగుంటుందని పార్ట్ టైం స్వీపర్ల డివిజన్ సంఘం అధ్యక్షులు కేశవులు డిమాండ్ చేస్తున్నారు. కేవలం జిల్లా అధికారుల నిర్లక్ష్యం కారణంగా పార్టీ స్వీపర్లు పండుగకు పస్తులు ఉండే పరిస్థితులు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి మానవత దృక్పథంతో పార్ట్ టైం స్వీపర్లకు పండుగకు వేతనాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

తమ భూమి మరొకరికి పట్టా

• తహసీల్దార్ కార్యాలయంలో బాధితుల ఆందోళన

నవతెలంగాణ-తిమ్మాజీపేట



తమకు తెలియకుండానే మరొకరి పేరు మీద పట్టా చేసిన రెవెన్యూ అధికా రులు విషయం తెలుసుకున్న బాధిత కుటుంబ సభ్యులు గురువారం తహసీల్దార్ కార్యాలయంలో బైఠాయించి ఆందోళన చేశారు. బాధితులు తెలిపిన వివరాలు.. మండల కేంద్రానికి చెందిన సాయికృష్ణ, శ్రీకాంత్, శివకుమార్ వీరికి ఇప్పలపల్లి శివారులో సర్వేనెంబర్ 289లో మూడెకరాల 38గుంటల భూమి ఉంది. అయితే గత నెల సెప్టెంబర్ 28న తహసీల్దార్ మరొకరు పేరు మీద ఉన్న భూమి చేసి అమలు చేశారు. బుధవారం క్రాప్‌లోన్ విషయమై గ్రామంలోని మీసేవ కేంద్రానికి వచ్చిన బాధితులకు తమ పేరు మీద భూమి లేదన్న విషయం తెలిసింది. దీంతో వెంటనే తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి తమ గోడను తహసీల్దార్‌కు వివరించారు. తమకు సమాచారం లేకుండా మరొకరి పేరు మీద భూమి ఎలా అమలు చేస్తారని బాధితులు తహసీల్దార్‌ను ప్రశ్నించారు. తాను పట్టా చేసిన సమయంలో లేనని గతంలో పనిచేసిన తహసీల్దార్ చేసి ఉంటాడని ఆయన కోర్టు ఉత్తర్వుల మేరకే పట్టా చేశారని అసలు తమకు తెలియకుండా మరొకరి పేరు మీద పట్టా ఎలా అయ్యిందని అయోమయానికి గురైన బాధితులు స్థానిక నాయకుల దృష్టికి తీసుకువెళ్లారు. బాధిత కుటుంబ సభ్యులు గురువారం తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి బయటాయించి ఆందోళన చేశారు. తమ భూమి తమకే చేయాలని తహసీల్దార్‌తో వాదనకు దిగారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్, మాజీ సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్, మాజీ అధ్యక్షుడు స్వామి, మాజీ డైరెక్టర్ వెంకటేష్‌ల భూమి మరొకరికి బదిలీ చేయడంపై బాధితుల తరపున తహసీల్దార్‌తో చర్చించారు.

హాసినికీ ఘన సన్మానం

నవతెలంగాణ-వెల్దండ

మండల కేంద్రానికి చెందిన హాసిని నీట్ పరీక్షల్లో 531 మార్కులతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సాధించింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలో గురువారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి హాసిని, ఆమె తండ్రి రామకృష్ణను శాలువాలు కప్పి సన్మానించారు. వైద్య విద్యలో ఉన్నతంగా రాణించి మంచి పేరు తెచ్చుకొని పేద ప్రజలకు వైద్యానికి సహాయపడాలన్నారు. అలాగే మండల పరిధిలోని చొక్కన్నపల్లి గ్రామానికి చెందిన అజయ్ కుమార్ ఇటీవల వెలువడి ప్రభుత్వ ఎస్‌జిటి ఉద్యోగంతో పాటే గ్రూప్-4, కోర్టు ఉద్యోగం సాధించారు. ఈ సందర్భంగా అజయ్ తండ్రి జంగయ్యను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్టా రాంరెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్, బీఆర్ఎస్ నాయకులు చల్ల మధుసూదన్ రెడ్డి, ప్రభాకర్, అశోక్, రవి గౌడ్, శ్రీను, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

• తెలంగాణ పండుగల్లో బతుకమ్మకు ప్రత్యేక స్థానం

• కలెక్టర్ బాదావత్ సంతోష్

నవతెలంగాణ-కందనూలు





బతుకమ్మ పండుగను పురస్కరించుకుని గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) వద్ద బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. సంస్కృతి, సంప్రదాయాలకి ప్రతీకగా తెలంగాణలో బతుకమ్మ పండుగ నిలుస్తుందని ముఖ్య అతిథిగా, కలెక్టర్, అదనపు కలెక్టర్లు కే.సీతా రామారావు, దేవ సహాయంలతో కలిసి గౌరీమాతకు పూజలు నిర్వహించి, బతుకమ్మ సంబరాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలకు చెందిన మహిళలు రంగురంగుల పూలతో అందంగా అలంకరించబడిన బతుకమ్మలతో ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరి బాగుండాలని గౌరమ్మ తల్లిని వేడుకుందామన్నారు. బతుకమ్మ పండుగ మన వారసత్వ పండుగ అన్నారు. బతుకమ్మ పండుగ ప్రకృతి ప్రేమను, సాంప్రదాయాలను ప్రతిబింబిస్తుందన్నారు. ఈ సందర్భంగా మహిళలు తీరొక్క పువ్వులతో, పసుపు కుంకుమలతో అలంకరించిన బతుకమ్మలను తయారుచేసి, సామూహికంగా పాటలు పాడుతూ పూజలు చేశారు. కార్యక్రమంలో జిల్లా మహిళా అధికారులు, అన్ని కార్యాలయాల మహిళా సిబ్బంది అధికారులు తదితరులు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు.

ఊరుకొండ : మండల కేంద్రంలో బతుకమ్మ సంబరాలు మహిళలంతా కూడి ఘనంగా జరుపుకున్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో మహిళా మణులు అందరూ కలిసి బతుకమ్మలను వివిధ రకాల పూలతో శోభాయమనంగా అలంకరించి బొడ్డెమ్మ లేస్తూ ఆడపడుచుల ఆత్మీయ పండుగ బతుకమ్మ పండుగను ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కృష్ణయ్య, ఎంపీఓ లక్ష్మణ్ నాయక్,ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఐకెపి సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

దుర్గాదేవి అలంకరణలో వాసవి మాత

నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలోని వాసవి కన్య కాపరమేశ్వరి ఆలయంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం వాసవి కన్య కాపరమేశ్వరి మాత దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పూజకు విచ్చేసిన జిల్లా వైద్య అధికారిని డాక్టర్ స్వరాజ్యలక్ష్మి ప్రసాద్ దంపతులను ఆలయ అర్చకులు హరిబాబు ఘనంగా సన్మానించారు.

వెల్దండ : మండల కేంద్రంలోని బుదార్‌పేట ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం 8వ రోజు దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో మిరియాల రాజయ్య పద్మ, ఉప్పు అంజనేయు లు జ్యోతి, ఆలంపల్లి కృష్ణ, అనిత దంపతులు, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, ఉప్పల ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, ఆర్య వైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి కల్మచర్ల రమేష్, జిల్లా కోశాధికారి శివ జగదీశ్వర్, అదనపు ప్రధాని కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, వంగూరు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మేడిశెట్టి సురేష్, తదితరులు పాల్గొన్నారు.



పెద్దకొత్తపల్లి : శరన్నవరాత్రుల సందర్భంగా మండల పరిధిలోని దేవుని తిరుమలాపూర్ గ్రామంలో శివన్నవరాత్రుల సందర్భంగా భక్తులు దుర్గామాతకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం పుట్ట లక్ష్మీ, ఆంజనేయులు, పుట్ట దేవమ్మ, శివల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల గ్రామ పెద్దలు, యువతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

తాండవాసుకి ప్రభుత్వ ఉపాధ్యాయ నియామకం

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని జొన్నల బొగుడ గ్రామానికి చెందిన రాత్లావక్ కార్తీక్ బుధవారం సీఎం రేవంత్ రెడ్డి 2024లో నిర్వహించిన డీఎస్సీలో 96 ర్యాంకు సాధించి ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టును పొందాడు. కార్తీక్ లంబడి కులానికి చెందిన నిరుపేద కుటుంబంలో పుట్టి స్వయంకృషితో చదువుకొని ప్రభుత్వ ఉపా ధ్యాయ ఉద్యోగాన్ని సాధించాడు. సీఎం రేవంత్ రెడ్డి నిరుద్యోగుల కోసం విద్యపై దృష్టి పెట్టి ఉపాధ్యాయ పోస్టుల నియామకాలు చేసినందుకు



తల్లిదండ్రులు, గ్రామ మాజీ ప్రజాప్రతితులు, గ్రామస్తులు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గ్రామ మాజీ ప్రజా ప్రజా ప్రతినిధులు కార్తీక్‌ను అభినందించారు.

మైలారం గుట్టను కాపాడుకుందాం

• పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ్

బల్మూరు : మండల పరిధిలోని మైలారం గ్రామ గుట్టపై మైనింగ్ తవ్వకాలకు ప్రయత్నిస్తే ప్రజాస్వామ్యుతంగా కాపాడుకుందామని రాష్ట పవర్తకుల సంఘం అధ్యక్షులు లక్ష్మణ్ గ్రామస్తులకు సూచించారు. గురువారం వరాహకుల సంఘం ఆధ్వర్యంలో మైలారం గ్రామ సమీపాన ఉన్న గుట్టను గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో మైలారం గుట్టను కాపాడుకునేందుకు కమిటీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అప్పుడే గుట్టతో పాటు ప్రకృతిని కూడా కాపాడుకుంటామన్నారు. గ్రామ కమిటీలు ద్వారా నిరసన వ్యక్తం చేస్తూ మండలస్థాయి, జిల్లాస్థాయిలో కూడా ప్రజాస్వామ్యయుతంగా, శాంతియుతంగా నిరసనలు తెలియజేస్తూ అధికారుల దృష్టికి, ప్రభుత్వం దృష్టికి మైలారం గుట్ట సమస్యను తీసుకెళ్దామన్నారు. మైలారం గుట్ట జీవనోపాధిగా గ్రామ ప్రజలు ఎంతోమంది జీవనాధారం గడుపుతున్నారని, అలాంటి పరిస్థితులను మైనింగ్ తవ్వకాల పేరుతో గ్రామ ప్రజలకు గ్రామాన్ని దూరం చేస్తున్నారని వాపోయారు. గ్రామ ప్రజల విన్నపాలను నిరసనలను ప్రభుత్వం గుర్తించాల్సిన అవసరముందన్నారు.కార్యక్రమంలో సంఘం నాయకులు, గ్రామస్తులున్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
గద్వాల -నారాయణపేట
శుక్రవారం | అక్టోబర్ 11, 2024 | www.navatelangana.com

దేశం ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయింది :ఎమ్మెల్యే



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం రతన్ టాటా మృతి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,ఎమ్మెల్యే తనయుడు బండ్లసాయి సాకేత్‌రెడ్డి రతన్ టాటాపారిశ్రామిక రంగానికే కాకుండా యావత్ దేశానికి తీరని లోటు అని అన్నారు. మృతునీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత దేశం ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయిందని, రతన్ టాటా మృతి దేశానికి తీరని లోటు అని పేర్కొన్నారు.రతన్ టాటా వ్యాపార రంగంలో నిబద్ధతకు, విలువలకు కట్టుబడిన గొప్ప వ్యక్తిగానే కాకుండా దాతృత్వానికి ప్రతీక అని కొనియాడారు. గొప్ప మేధావి, మానవతావాది అయిన రతన్ టాటా గారి కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జి.వేణుగోపాల , మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్ కౌన్సిలర్లు, మురళి , శ్రీను , సాయి శ్యామ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆంజనేయులు నాయకులు గోవిందు , శేఖర్ రెడ్డి, నరసింహ రెడ్డి, ఆంజనేయులు, గంట రమేష్, కురుమన్న , లక్ష్మీకాంత్ రెడ్డి ధర్మ నాయుడు, రామాంజనేయులు, వీరేష్ ,ప్రవీణ్, గాంధీ, వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఆందోళనలకు గురి కావొద్దు : డాక్టర్ శ్రీలత



నవతెలంగాణ - ఊట్కూర్

మానసిక వ్యాధిగ్రస్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని డాక్టర్ శ్రీలత అన్నారు.ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా గురువారం మండల కేంద్రమైన ఊట్కూర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన సదస్సును నిర్వహించారు.కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి విజయ్ కుమార్ పర్యవేక్షకులు నరసింహులు ఫార్మసిస్టు శ్రీనివాస్ నర్సింగ్ ఆఫీసర్ సౌందర్య,అంగన్వాడి సూపర్వైజర్ అంజమ్మ అంగన్వాడీ పాల్గొన్నారు

నిషేధిత మత్తు పదార్థాలను నిరోధించుటకు కఠిన చర్యలు తీసుకోవాలి

- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గుంగళ్ళ రంజిత్ కుమార్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలో విస్తృతంగా గంజాయి వ్యాపిస్తుందన్న వార్తల నేపథ్యంలో దీనిపై మరియు గ్రామాలలో నిషేధిత మత్తు పదార్థాల ను విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకొవాలని,ముఖ్యంగా యువత ఇలాంటి మత్తుకు దూరంగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఈరోజు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా గొంగళ్ళ రంజిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి వ్యాపిస్తుందన్న వార్తల నేపథ్యంలో ప్రజలు బయోందోళనలకు గురవుతున్నారని వీటిపై ప్రజలకు భరోసా కల్పించుటకై తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. గంజాయి లాంటి మత్తుకు అలవాటు పడ్డ యువత సమాజంలో అనేక రకాల అసాంఘిక కార్యక్రమాలకు కారణమవుతున్నారని వీటిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఈ విషయమై ప్రజలను చైతన్యపరచాలని ఒకరోజు నిరాహార దీక్ష చేయడం జరిగిందని,ఎవరికైనా ఎక్కడైనా అనుమానస్పద రీతిలో యువత కనపడితే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. రాజకీయాలకు తావులేకుండగా పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ జిల్లాను కాపాడుకోవాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. గ్రామాలలో కల్తీ కల్లు స్వైర విహారం చేస్తున్నదని,ఆల్ప్రాజోలం,సిహెచ్, డైజోఫాం లాంటి నిషేధిత మత్తు పదార్థాలను కల్లు లో కలుపుతున్నారని దీనిపై కూడా సంబంధిత ఎక్సైజ్ శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు నాయకులు లవన్న, శ్రీనివాస్ యాదవ్, విష్ణు,ప్రేమ్ రాజ్,రంగస్వామి, మల్దకల్,అడవిఆంజనేయులు,రాముడు,రాజు,శాంతన్న,భూపతి,వీరేష్ జమ్మన్న నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

వీధి శూనకలపై వెంటనే చర్యలు తీసుకోవాలి

- నడిగడ్డ హక్కుల పోరాట సమితి నేతివానీపల్లి గ్రామ అధ్యక్షులు బోయ తిమ్మప్ప



మల్దకల్ :మండలం నేతివానీపల్లి గ్రామంలో విధికుక్కలు వీర విహారం చేస్తూ, గ్రామంలోని ప్రజలను, భూగులు పుట్టేలా భయందోళన నెలకొంది, కనబడ ప్రతి ఒక్కరిపై ఎగబడి కరు స్తూన్నాయి. ఇప్పటికే విధుల్లో తల్లీ శూన కాలు 6-8 మందిని కరిచి నట్టు గ్రామంలోని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో రెండేళ క్రితం నేతివానిపల్లి గ్రామం తండా లోని విధికుక్కలు 6ఏళ్ల అబ్బాయి గల్కన మనవడి కొడుకి కుక్క కరవడం వలన కర్నూలులోని హాస్పిటల్ లో పిచ్చిగా ప్రవర్తించి మరణించలేదా అదే విదంగా మాజీ సర్పంచ్ మల్దకల్ గారి పెద్ద కుమారుడు యువకుడు మల్లికార్జున్ 15 సంవత్సరాల క్రితం కూడా ఇదే ఘటనతో మరణించిన సంఘటన మర్చిపోయారా అంటూ గ్రామ ప్రజలు ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్రను వీడి, వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాం

శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న సీనియర్ సివిల్ జడ్జి



నవతెలంగాణ-మల్దకల్

ఆదిశిల క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని గురువారం జోగులాంబ గద్వాల జిల్లా సీనియర్ సివిల్ జడ్జి గంట కవితా దేవి సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమెకు ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికి అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామివారి శేష వస్త్రంతో సన్మానం చేశారు.

పురుషోత్తం రెడ్డికి ఘన నివాళి



నవ తెలంగాణ - నారాయణపేట

హైద్రాబాద్ హైటెక్స్ లో గురువారం తెలంగాణ మంత్రివర్యులు ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి ఏకాదశ దినకర్మ కార్యక్రమంలో నారాయణపేట శాసన సభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి, మాజీ డిసిసి సభ్యులు కుంభం సుకుమార్ రెడ్డి పాల్గొని రాష్ట్ర మంత్రి ఎన్. ఉత్తం కుమార్ రెడ్డి తండ్రి స్వర్గీయ పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఘనంగా సద్దుల బతుకమ్మ

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

బతుకమ్మ పండుగ తెలంగాణ రాష్ట్ర ప్రత్యేకతను, మన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబిస్తుం దని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. గురువారం ఐ.డి.ఓ.సి ఆవరణలో ఏర్పాటు చేసిన సద్దుల బతుకమ్మ సంబరాలలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గౌరీమాత పూజ నిర్వహించి, బతుకమ్మ వేడుకలను అధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలు రంగు రంగుల బతుకమ్మలతో ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు, ఆర్.డి.ఓ రామ్ చందర్, వివిధ జిల్లా శాఖల అధికారులు, మహిళ ఉద్యోగులు,పాల్గొన్నారు.

అయిజ : ఐద్వా అయిజ కమిటీ ఆధ్వర్యంలో దుర్గా నగర్ ఎరియాలో బతుకమ్మ సంబురాలు జరిగాయి. ఆడపిల్లలను పుట్టనిద్దాం, పెరగనిద్దాం, చదవనిద్దాం, ఎదగనిద్దాం అని నినాదాలు చేస్తూ, బతుకమ్మ పాటలతో ఈ బతుకమ్మ సంబురాలు జరుపుకున్నారు. ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి నర్మద మాట్లాడుతూ ఆడపిల్ల





ఆత్మగౌరవానికి ప్రతీక బతుకవ ్మ ఈ సృష్టికి మూలమైన



మహిళను అగ్రభాగాన నిలిపే పండుగ బతుకమ్మ అన్నారు. ఆడపిల్లల్ని, పుట్టనిద్దాం, బ్రతకనిద్దాం, చదవనిద్దాం అమ్మాయిల సమానత్వాన్ని కోరుతూ దశాబ్దాలుగా జరుపుకుంటున్నారు. మహిళా రక్షణ ప్రభుత్వాల ప్రధాన బాధ్యత ఉండాలని పాఠశాల విద్య నుండే మహిళ సామానత్వంపై విద్యార్థులు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు రాధమ్మ నాయకులు సుష్మ, కళావతి, శైలజ, సోమేశ్వరి, సుచిత్ర, పుష్ప, రాజేశ్వరి మాధవి, రేణుక పాల్గొన్నారు.

మక్తల్ :మక్తల్ పట్టణంలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 19వ దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సద్దుల బతుకమ్మను నిర్వహించారు. అనంతరం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఏర్పాటుచేసిన కొలనులో శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు హంస వాహనంపై జలవిహారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొత్త శ్రీనివాస్‌గుప్తా, ఆలయ కమిటీ అధ్యక్షుడు కట్టా సురేష్,మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి. కొండయ్య, నేరేడుగం పశ్చిమ విరక్త మఠం సిద్ధి లింగేశ్వర స్వామీజీ, ప్రజా ప్రతినిధులు, ఆర్యవైశ్యులు, తదితరులు పాల్గొన్నారు.

క్రిష్ణా :మండల కేంద్రంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. క్షీరలింగేశ్వర మఠం ఆవరణంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ,బిఆర్ఎస్ నాయకులు శివరాజ్ పాటిల్, మాజీ సర్పంచ్ రామకృష్ణ ధని, అమర్ దీక్షిత్, సోమశేఖర్ గౌడ్, వై శివప్పా, డి కె కిష్టప్ప, సురేష్, శాంక్రప్ప, మంజు, సంగప్పా ఉన్నారు.



దామాషా ప్రాతిపదికన ఎన్నికలను నిర్వహించాలి : సీపీఐ(ఎం)



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

దేశం ఎదుర్కొంటున్న సంక్షోభాల నుండి దృష్టి మరల్చడానికి కేంద్ర ప్రభుత్వం జమిలి ఎన్నికలను అడ్డుపెట్టుకుంటుందని కేంద్ర ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే దామాషా ప్రాతిపదికన ఎన్నికలను నిర్వహించాలని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, టీ.సాగర్ డిమాండ్ చేశారు. శుక్రవారం శాంతినగర్ లోని స్థానిక భవాని ఫంక్షన్ హాల్ లో ఉప్పేర్ నరసింహ సభాధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుస్థిరపాలన పేరుతో దేశ సమాఖ్య వ్యవస్థపై ముప్పేట దాడి చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న జమిలి ఎన్నికల వల్ల దేశంలో ప్రశ్నించే శక్తులను గొంతు నొక్కడానికి ప్రయత్నిస్తుందన్నారు.ప్రస్తుతం ప్రపంచంలో బెల్జియం దక్షిణాఫ్రికా స్వీడన్ దేశాలలో మాత్రమే జమిలి ఎన్నికలను అమలుపరుస్తున్నారని ఈ దేశాలలో కూడా దామాషా ప్రాతిపదికన ఎన్నికల నిర్వహిస్తున్నారని అన్నారు కేంద్ర ప్రభుత్వానికి ప్రజాస్వామ్యం పై ఏమాత్రం విశ్వాసం ఉన్న వచ్చిన సీట్ల ఆధారంగా కాకుండా ఓట్ల సంఖ్య ఆధారంగా ప్రజాప్రతినిధులను ఎన్నిక చెయ్యాలని డిమాండ్ చేశారు. దామాషా ప్రాతిపదిక ఎన్నికల ద్వారా సీట్ల ద్వారా కాకుండా పోటీ చేసిన అభ్యర్థికి వచ్చిన ఓట్ల సంఖ్య ఆధారంగా ప్రజాప్రతినిదులను ఎన్నుకోవ డం ద్వారా ప్రజాస్వామ్యం పరిపుష్ట మవుతుందన్నారు. ఇటీవల వెలువడిన హర్యానా ఫలితాల్లో కూడా బిజెపి కాంగ్రెస్ పార్టీ కన్న అతి స్వల్పంగా 0.6శాతం ఓట్ల మార్జిన్ మాత్రమే సాధించిందని దీనివల్ల ఓట్ల శాతానికి విలువ లేకుండా పోయిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు పూర్తయి నప్పటికీ ఎన్నికల హామీలు అమలు చేయకుండా హైడ్రా పేరుతో పేదల ఇళ్ళు కూల్చి వేయడం సరికాదన్నారు బహుళ జాతి కంపెనీలు కార్పొరేట్ శక్తులు ఆక్రమించిన భూముల జోలికి వెళ్లకుండా పేదలకు ప్రత్యామ్నాయం చూపించ కుండా పేదల ఇళ్ళు కూల్చి వేసే చర్యలు తాము వ్యతిరేకిస్తు న్నామని అన్నారు రాష్ట్రంలో నిత్య వసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని ఇదే అదనుగా మధ్య దళారులు కృత్రిమ కొరత సృష్టించి విపరీతంగా ధరలను పెంచారన్నారు. నిత్యవ సర వస్తు వులలో కల్తీలు కూడా పెరిగిపోయాయని దీని ద్వారా ప్రజా ఆరోగ్యం సైతం ప్రమాదంలో పడిం దని ప్రభుత్వం తక్షణమే ధరలను నియత్రి ంచి ఆహార కల్తీకి అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రైతాంగాన్ని కలుపుకొని ఉద్యమాలకు సిద్ధం చేస్తామని హెచ్చించారు ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులురమణ,జిల్లా కార్యదర్శిఎ.వెంకట స్వామి, జిల్లా కమిటీ సభ్యులు రేపల్లె దేవదాస్,జి.రాజు, పరంజ్యోతి, వివి నరసింహ, మద్దిలేటి,నర్మద, ఈదన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన వాల్మీకి దేవాలయ నిర్మాణానికి 50వేల విరాళం

- జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ- గట్టు

మండలం గంగిమాన్ దొడ్డి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి నూతన వాల్మీకి దేవాలయ నిర్మాణాని పరిశీలించితన వంతు సహాయంగా 50వేల రూపాయలను వాల్మీకి కుల పెద్దలకు కమిటి సభ్యులకు నగుదును గురువారం అందజేశారు.అనంతరం,బాసు హనుమంతు నాయుడు ను పూలమాలవేసి శాలువతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జయసింహారెడ్డి, నూర్ పాషా,టిఆర్ఎస్ వెంకటేష్,ఎస్. రాము,కొళాయి భాస్కర్, రాజు నాయుడు,తిమ్మప్ప గౌడ్,నల్లారెడ్డి, లబ్బన్న,వెంకటన్న,రోల్ కృష్ణ,గుడిసె నరసింహులు,కావలినరసింహులు, పరుశరాములు, ఎస్. ఆంజనేయులు,ముని,జక్కి ఆంజనేయులు, డిఏపినరసింహులు, ఈరన్న, చాకలి గురు,గౌల నరసింహ, సిద్ధు,తెలుగు రమేష్, మధు, నర్సింహులు, సంతోష్,కర్రెప్ప,రాజు,తిమ్మరాజు, నల్లగట్టు రాముడు, కారేప్ప, రాముడు,, మండల,గ్రామ వాల్మీకి నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

చిన్నోనిపల్లి ఆర్ఆర్ సెంటర్‌ను అడిషనల్ కలెక్టర్ తనిఖీ

నవ తెలంగాణ- గట్టు

మండలంలోని మండల పరిధిలోని చిన్నో నిపల్లి ఆర్ఆర్ సెంటర్లు అంతా కలియతిరిగి నిర్వా సితులు అందరూ కూడా ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ నర్సింగ రావు అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరికి మరుగుదొడ్ల మంజూరు కోసం తమ ఎన్ఆర్ఈజీఎస్ జాబ్ కార్డు ఆధార్ కార్డు డీటెయిల్స్ ఇచ్చి ప్రతి ఇంటికి మరుగుదొడ్డు నిర్మించుకోవాలని దరఖాస్తు పెట్టుకున్న ప్రతి ఒక్కరికి తక్షణమే మంజూరు చేస్తామన్నారు. అదే విధంగా స్కూల్ బిల్డింగ్ పనులను పరిశీలించారు. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి పనులను త్వరితగతిన చేపట్టాలని ఆదేశాల ఇస్తామని గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తమరి వెంట మాజీ ఎంపీపీ విజయ్ కుమార్ పాల్గొని ప్రతి ప్లాట్ ను పరిశీలిస్తూ



మిషన్ భగీరథ నిటీని కూడ ప్రజలు కు సంపూర్తిగా నీటిని అందించాలని వివిధ సమస్యలను అడిషనల్ కలెక్టర్‌కి వివరించారు.

బాపుబాటలో సత్యశోధన పాదయాత్ర

నవతెలంగాణ- మల్దకల్

మండల కేంద్ర సమీపంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ నర్సింగరావు మద్దతు తెలిపారు వంద రోజులు వెయ్యి కిలోమీటర్లు మహాత్మా గాంధీ సిద్ధాంతాలు, ఆశయాలు మరో మారు ప్రజల్లో కి తీసుకెళ్లాలని మహా యజ్ఞం ప్రారంభించిన ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా రిటైర్డ్ డిఈఓ డాక్టర్



విజయకుమార్ పాదయాత్ర 10వ రోజు కు చేరింది.

ఐజ మండల కేంద్రం నుంచి మల్దకల్ మండల కేంద్రానికి ప్రారంభమైంది.పాదయాత్రలో శిష్యుడు శ్రీ నర్సింగరావు.బాపు బాటలో సత్యశోధన యాత్రలో వెళ్తున్న డాక్టర్ విజయ్ కుమార్ ఆయన శిష్యులు ప్రస్తుత జోగులాంబ గద్వాల జిల్లా అడిషనల్ కలెక్టర్ నర్సింగరావు కలిసి ఆత్మీయ మద్దతు తెలిపారు.

వాసవి కన్యకా పరమేశ్వరిమాతను దర్శించుకున్న డాక్టర్ పూరి సురేష్



నవతెలంగాణ -మల్దకల్

మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు దుర్గాదేవి మాతగా వాసవి కన్యకా పరమేశ్వరిని దర్శనమిచ్చారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ వాసవి సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పూరి సురేష్ శెట్టిని ఆహ్వానించారు. వీరికి పట్టణ సంఘం ,మండల సంఘం ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఈ నాగరాజు, పట్టణ అధ్యక్షుడు బాదం శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ నాగరాజు, అవోపా అధ్యక్షుడు నరహరి, వెంకటేశు ,ఇల్లూరి గంగాధర్ డాక్టర్ రామాంజనేయులు, ఉమేష్ గుప్తా, మహిళలు పాల్గొన్నారు

ఆదిత్య పరా శ్రీ స్వామీజీకి ఘన సన్మానం



నవతెలంగాణ- ఊట్కూర్

అమ్మవారికి నిత్యం పూజ చేయాలని అంబాత్రయ క్షేత్రం వ్యవ స్థాపకులు ఆదిత్య పరా శ్రీ స్వామీజీ అన్నారు. మండల పరిధి లోని బిజ్వార్‌లో వెలసిన అంబాత్రయ క్షేత్రంలో పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో గంధర్వుడు డాక్టర్ దీక్షితులు సుబ్రహ్మణ్యం తన భక్తిగన లహరితో ప్రాంగణమంతా మర్మోగిపోయింది. శ్రీఆదిత్య పరాశ్రీ స్వామీజీ ఆయను ఘనంగా సన్మానించారు. అమ్మవారికి నిత్యం పూజ చేయాలన్నారు. అనంతరం దాండియా కార్యక్రమం నిర్వహించారు.